# విద్యార్థుల్లో క్రీడాసక్తి పెంచాలి

**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు ప్రారంభించిన సిఎం రేవంత్**

**ఫుట్‌బాల్‌లో 4 గోల్స్ కొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన సిఎం**

**లెమన్ అండ్ స్పూన్ పోటీలో మొదటి బహుమతి గెలిచిన కొండా సురేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మా ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని రూపొందించింది. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో 'ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ లెజిస్లేచర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్-2026' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రజాప్రతినిధులు మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం. తమ కేబినెట్‌లో మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని గ్రామీణ స్థాయిలో సీఎం కప్ స్పోర్ట్స్ నిర్వహించామని చెప్పారు.క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం, దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుట్ బాల్ దిగ్గజం హైదరాబాద్ కు వస్తే మన ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది, కానీ ప్రతిపక్ష నాయకులు డ్రగ్ లాడ్ కింగ్‌ను రాష్ట్రానికి పిలవాలని భావిస్తున్నారో నాకు తెలియదని ఎద్దేవా చేశారు. యువత ఫామ్ హౌస్ పార్టీలకు దూరంగా..మత్తుకు దూరంగా ఉండాలని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైందని, ఎల్బీ స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రూ.700 కోట్లతో గచ్చిబౌలి స్టేడియం ను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నామని, 2034 ఒలింపిక్స్ నిర్వహించే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని. వచ్చే మూడేళ్లలో క్రీడలన్నింటికీ అక్కడే నిర్వహించే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. 1950-60 దశకంలో మొట్టమొదటి సారి ఫుట్‌బాల్‌లో భారత్ 4వ స్థానంలో నిలిచిందని, ఆనాడు 7 మంది క్రీడాకారుల్లో నలుగురు హైదరాబాద్ నగరానికి చెందినవారే ప్రాతినిధ్యం వహించారని చెప్పారు. మళ్లీ ఆ స్థాయికి క్రీడా స్ఫూర్తిని నింపి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించామన్నారు. రాజకీయపరంగా విమర్శలు చేస్తే పట్టించుకోను. బీఆర్ఎస్ నేతలు క్రీడలను ఎందుకు బహిష్కరించారో చెప్పాలి అని రేవంత్ రెడ్డి అన్నారు. యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ.. నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పనిచేసే వారికి ఇది అద్భుతమైన అవకాశం, ఇక్కడ అద్భుతంగా ఆడకపోవచ్చు.. కానీ అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడానికి ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యులుగా ఉన్నారు, రంజీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది, కానీ తెలంగాణ ఏర్పడిన తరువాత క్రీడా స్ఫూర్తి కరువైంది, అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకుని రాణించాలని పిలుపునిచ్చారు. కాగా, బడ్జెట్ సమావేశాల సందర్భంగా నిర్వహించే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 14 ఏళ్లుగా నిలిచిపోయిన క్రీడా సంప్రదాయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తిరిగి ప్రారంభించారు. ప్రారంభించడమే కాకుండా సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి పలు క్రీడల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని కలిగించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, ఇతర క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్టేడియంలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని అందరిలో జోష్ నింపారు. ఫుట్‌బాల్ ఆటలో సీఎం టీమ్ నుంచి నాగార్జునసాగర్ ఎంఎల్ఏ జైవీర్ గోల్ కొట్టారు. స్పీకర్ టీమ్‌ను గెలిపించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి జట్టు మారారు. ఎంఎల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. స్పీకర్ టీమ్ కోసం సీఎం గోల్ కొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్ బాల్‌లో 4 గోల్స్ సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచినారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కబడ్డీలో టీమ్ బీపై టీమ్ ఏ విజయం సాధించింది. స్పోర్ట్స్ మినిస్టర్ శ్రీహరి టీమ్‌కు విజయం వరించింది. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి, రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.



శనివారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు ప్రారంభించిన సందర్భంగా విలువిద్యా ప్రదర్శనలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి

## 30న అసెంబ్లీలో సన్న బియ్యంతో విందు భోజనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** సన్నబియ్యంతో విందు భోజనం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 30వ తేదీన అసెంబ్లీ సెంట్రల్ హాల్లో సన్నబియ్యంతో వండిన విందు భోజనాన్ని వడ్డించనున్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ విందును ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 3.39 కోట్ల మందికి దీనిద్వారా ప్రయోజనం పొందుతున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు ఈ విందు భోజనం నిర్వహించనుండగా ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు.

## పారదర్శకతతో పనులు చేస్తే నగరాభివృద్ధి

**నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్,మార్చి 28,ప్రభాతవార్త:** పారదర్శకతతో పనులు చేస్తే నిజామాబాద్ నగరం అభివృద్ధిచెందుతోందని నగరం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొస్తామని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ అన్నారు. శనివారం నిజామాబాద్ నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై కీలక సూచనలు చేశారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్‌లైట్లు వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను వేగవంతం చేయాలని, ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నగరస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నిజామాబాద్‌ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు.



## యుద్ధంతో పాకిస్థాన్‌లో తీవ్రస్థాయికి ఇంధన సంక్షోభం

**ఇస్లామాబాద్, మార్చి 28:** పశ్చిమాసియా యుద్ధంతో దాయాది దేశం పాకిస్థాన్ తీవ్ర ఇంధన సంక్షోభంలో చిక్కుకున్నది. పశ్చిమాసియా లో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావంతో అక్కడ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. దేశవ్యాప్తంగా 11.67 కిలోల గ్యాస్ సిలిండర్ ధర పాకిస్థాన్ రూపాయల్లో ఏకంగా రూ.5,135 స్థాయికి పెరిగింది. పంజాబ్ ప్రావిన్స్‌లో ఈ ధరల పెరుగుదల మరీ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్యాస్ ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఎల్పీజీతో నడిచే ఆటోలు, బస్సులు, మినీ బస్సుల రవాణా చార్జీలు పెరగడంతో తక్కువ, మధ్యతరగతి ఆదాయ వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పాకిస్థాన్‌లో ఇంధన నిల్వలు కూడా ప్రమాదకర స్థాయిలో అడుగంటిపోయాయి. పాకిస్థాన్ పెట్రోలియం శాఖ కార్యదర్శి సెనేట్ కమిటీకి తెలిపారు. పాకిస్థాన్ తన పెట్రోలియం అవసరాల్లో దాదాపు 70 శాతం మధ్యప్రాచ్యం నుంచే దిగుమతి చేసుకుం టున్నది. ప్రస్తుత సంక్షోభంవల్ల సరఫరా మార్గాలు దెబ్బతిన్నాయి. సరఫరాలో అంతరాయాల కారణంగా ఏప్రిల్ 14 తర్వాత దేశంలో తీవ్రమైన గ్యాస్ కొరత ఏర్పడవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి మాటలకు ఎవరమూ భయపడం : సబితా ఇంద్రారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. "సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు ఎవరమూ భయపడము. మమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారని సీఎం అంటున్నారు. రెండేళ్లు ఆగితే ప్రజలు మిమ్మల్ని బహిష్కరిస్తారు. ప్రజలకు నష్టం జరిగితే ఆరు నూరైనా అడ్డుకొని తీరతాం. మూసీ కోసం 10 వేల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. మూసీ కోసం 3 వేల ఎకరాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేం మూసీకి వ్యతిరేకం కాదు. ప్రభుత్వం దోపిడీకి వ్యతిరేకం. ఇళ్లు, భూములు లాక్కుంటుంటే మేం చేస్తూ కూర్చోవాలా?. ప్రజల కోసం కోర్టులకే కాదు ఎంత దూరమైనా వెళ్తాం." అని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.




ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న అజీజ్ పాషా

## భూదాన యజ్ఞబోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలి

**ఆ భూములను పేదలకు పంచాలి: మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్‌పాషా**

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేయాలని, మిగిలి ఉన్న వేలాది ఎకరాల భూదాన భూములను భూమిలేని, ఇళ్లులేని పేదలకు పంచాలని మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్‌పాషా విజ్ఞప్తి చేశారు. శనివారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో భూదాన భూములను పరిరక్షించాలని, భూదాన బకాసురులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ సర్వోదయ మండలి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై అజీజ్‌పాషా మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర యోధుడు ఆచార్య వినోభా భావే హైదరాబాద్ రాష్ట్రంలో ధనిక భూస్వాముల నుంచి లక్షా డెబ్బై తొమ్మిది వేల ఎకరాల భూములను భూదానోద్యమం ద్వారా సేకరించాడని, భూదాన యజ్ఞ బోర్డు ఏర్పాటుచేసి, ఈ భూములను పేదలకు పంపిణీ చేయాలని అప్పటి ప్రభుత్వానికి అప్పచెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే భూకబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకుని, తిరిగి భూదాన భూములను స్వాధీనం చేసుకోవాలని, గ్రామాలలో భూమిలేని నిరుపేదలకు, పట్టణాలలో ఇల్లు లేని పేదలకు ఆ భూములను పంచాలని కోరారు. ఆర్.శంకర్‌నాయక్ మాట్లాడుతూ భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ రాజేందర్‌రెడ్డి వందలాది ఎకరాల భూదాన భూములలో తప్పుడు పత్రాలు సృష్టించి, మోసపూరిత అమ్మకాలు జరిపాడని, ప్రభుత్వం వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## స్త్రీనిధి బలోపేతానికి మరింత కృషి జరగాలి

**రుణాలు, రికవరీ నిధుల దుర్వినియోగాన్ని ఉపేక్షించబోం**

**గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** స్త్రీనిధి బలోపేతానికి సెర్ప్, మెప్మా సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని, రుణాలు, రికవరి నిధుల దుర్వినియోగంపై సమాఖ్యలు తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క సూచించారు. స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న సెర్ప్, మెప్మా సిబ్బందిని అభినందించారు.

స్త్రీనిధి సేవలను అన్ని సంఘాలకు విస్తరించి మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయ ఆడిటొరియంలో శనివారం నిర్వహించిన స్త్రీనిధి 13వ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతిష్టాత్మక తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా రానున్న అయిదేళ్లలో మహిళల ఆర్థికాభివృద్ధికి లక్ష కోట్ల రుణాలు అందించడంతోపాటు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

స్త్రీనిధి ద్వారా వ్యవసాయం, పశుసంవర్ధక, ఎస్ఎంఇ తదితర రంగాలకు రుణాలు విస్తరించి ఆధునిక సాంకేతికతతో డిజిటల్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. లోన్ భీమా, ప్రమాద బీమా పథకాల ద్వారా ఎస్‌హెచ్‌జి సభ్యుల కుటుంబాలకు రక్షణ కల్పిస్తూ బ్యాంకు లింకేజి కింద రూ.2 లక్షలు, ప్రమాద భీమా కింద రూ.10 లక్షల వరకు చెల్లింపులు చేస్తున్నామన్నారు.

జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణానికి స్త్రీనిధి రూ.33 కోట్లు అందించగా, వీటిలో స్త్రీనిధి కార్యాలయాలకు కూడా వసతి కల్పిస్తూ, భవిష్యత్తులో ప్రత్యేక భవనాల కోసం స్థల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘ సభ్యులకు ముఖ్యంగా మండల, పట్టణ సమాఖ్యల అధ్యక్షులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ సంకల్పం సాధ్యమవ్వాలని ఆకాంక్షించారు. స్త్రీనిధి అవార్డులు



## ఉగ్రవాదానికి కేంద్ర బిందువుగా పాకిస్థాన్

**గ్లోబల్ టెర్రర్ సూచీలో అగ్రస్థానం**

**గ్రీస్, మార్చి 28:** ప్రపంచం మొత్తం ఉగ్రవాదం తగ్గుముఖం పడుతుంటే పాకిస్థాన్ మాత్రం దానికి పూర్తి భిన్నంగా ఉంది. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ జీటీఐ 2026 ప్రకారం, ఉగ్రవాదం వల్ల అత్యంత ఎక్కువగా ప్రభావితమైన దేశంగా పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ నివేదికలోని గణాంకాలు పాకిస్థాన్ ఎదుర్కొంటున్న తీవ్రమైన అంతర్గత సవాళ్లను, దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానాల వైఫల్యాలను స్పష్టంగా ఎత్తిచూపుతున్నాయి. గ్రీక్ సిటీ టైమ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ సూచీలో పాకిస్థాన్ ఉగ్రవాదానికి కేంద్ర బిందువుగా నిలిచింది. 2025 సంవత్సరంలోనే దేశంలో 1,045 ఉగ్రదాడులు జరిగాయని, వాటిలో 1,139 మంది ప్రాణాలు కోల్పోయారని నివేదిక వివరించింది. మరో 1,595 మంది గాయపడగా, 655 మందిని ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారు. ఇండెక్స్‌లో 8.574 స్కోరుతో పాకిస్థాన్ అన్ని దేశాల కంటే ముందుంది. 2013 తర్వాత పాకిస్థాన్‌కు ఇదే అత్యంత హింసాత్మక సంవత్సరమని నివేదిక పేర్కొంది. ప్రపంచమంతటా ఉగ్రవాదం తగ్గుతుంటే, పాక్‌లో ఈ స్థాయి పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది. పాకిస్థాన్‌లో జరుగుతున్న హింస భౌగోళికంగా కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని నివేదిక గుర్తించింది. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే 2025లో మొత్తం దాడుల్లో 74 శాతం, మరణాల్లో 67 శాతం నమోదయ్యాయి. ఈ ప్రాంతాలు నిరంతర అస్థిరత, బలహీనమైన ప్రభుత్వ నియంత్రణతో ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయని నివేదిక తెలిపింది. ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ సరిహద్దు వెంబడి దశాబ్దాలుగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదాసీన వైఖరే ఇందుకు కారణమని విశ్లేషించింది.

## అమెరికన్ ఎయిర్‌బేస్‌పై ఇరాన్ దాడి

**పది మంది అమెరికా సైనికులకు తీవ్రగాయాలు**

**దుబాయి, మార్చి 28:** ఇరాన్ యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దళాలు విరుచుకు పడుతుంటే.. ఇరాన్ మాత్రం గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేస్తోంది. తాజాగా సౌదీలోని అమెరికన్ ఎయిర్‌బేస్‌పై ఇరాన్ దాడి చేసింది. ఇరాన్ జరిపిన మిస్సైల్ దాడిలో 10 మంది అమెరికన్ సైనికులు గాయపడ్డట్లు సమాచారం. కొన్ని సైనిక విమానాలు కూడా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఈ అంశంపై అమెరికా, సౌదీ ప్రభుత్వాల నుంచి అధికారిక సమాచారం మాత్రం రాలేదు. సౌదీలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిం ˆబేస్‌పై ఇరాన్ జరిపిన దాడిలో యూఎస్ రీఫ్యూ యెలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ధ్వంసమైందని అక్కడి మిలిటరీ ప్రతినిధులు తెలిపారు. కొందరు సైనికులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. 10 ట్రూప్‌లకు చెందిన సైనికులు గాయాల పాలయ్యారు. ఈ ఘటనకు సంబం ధించిన శాటిలైట్ ఇమేజ్ ఒకటి ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. మిస్సైళ్లతోపాటు, మానవరహిత డ్రోన్లతో కూడా ఇరాన్ దాడి చేసినట్లు తెలుస్తోంది. నెల రోజులుగా ఇరాన్ యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో ఇరాన్ సైనికులు, పౌరులతోపాటు అమెరికా, ఇజ్రాయెల్ సైనికులు కూడా మరణించారు. అమెరికాకు సంబంధించి



300 మంది గాయపడినట్లు అక్కడి అధికారవర్గాలు తెలిపాయి. వీరిలో చాలా మంది కోలుకుని తిరిగి విధుల్లో చేరారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌పై దాడి జరగడం ఇదే మొదటిసారి కాదు. ఈ నెల ప్రారంభంలో కూడా ఒకసారి దాడి జరిగింది.

## సవాళ్లను ఐక్యంగా ఎదుర్కొందాం

**ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, డీలర్స్ అసోసియేషన్స్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమావేశం**

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఐక్యంగా ఎదుర్కొంటేనే మనం విజయాన్ని సాధించగలమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం సిజిఒ టవర్స్‌లో తెలంగాణలో పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి, ఎల్‌పిజి సరఫరా, లభ్యత ప్రస్తుత పరిస్థితులపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, డీలర్స్ అసోసియేషన్స్ తో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వారం రోజులుగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ సరఫరాలపై ప్రజల్లో ఒక రకమైన ఆందోళన నెలకొందన్నారు. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ పంపుల్లో ఇంధనం లేదని చెప్పడం, కొంతసేపు పంపులను మూసివేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితులు ప్రజల్లో భయాందోళనలను కలిగించాయన్నారు. అయితే, వాస్తవానికి ఈ పరిస్థితులు మన రాష్ట్రానికి, మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన యుద్ధ వాతావరణం, అంతర్జాతీయ ఉద్రిక్త తలు వంటి కారణాల వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. అందువల్ల ప్రపంచ పరిస్థితుల ప్రభావం మన దేశంపైన కూడా పడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా భారత ప్రభుత్వం సమర్థవంతంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. దేశంలో అంతర్గతంగా జరుగుతున్న ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచుతూ, అవసరమైన ఇంధనాన్ని దేశంలోనే అందించే దిశగా కృషి జరుగుతుందన్నారు. అంతేకాకుండా విదేశాల నుండి రావాల్సిన పెట్రోలియం ఉత్పత్తులను సైతం విజయవంతంగా దిగుమతి చేసుకునే విధంగా ముందుకు సాగుతుందన్నారు. మన దేశంలో వాహనాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందన్నారు. ప్రజల అవసరాలు సైతం పెరుగుతు న్నాయని, గతంలో కట్టెలు, కిరోసిన్ వంటి ఇంధనాలను ఉపయోగించిన ప్రజలు, ఇప్పుడు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎల్‌పిజి గ్యాస్‌ను ఉపయోగిస్తున్నారని అన్నారు.

## దేశంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగే వంద జిల్లాల గుర్తింపు

**రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో అధిక ప్రమాదాలు**

**సైబరాబాద్‌కు మొదటి స్థానం**

**విజయవాడ రహదారిపై అత్యధిక మరణాలు**

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం చేబట్టిన చర్యల్లో భాగంగా అత్యధిక ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పరిశీలించగా ఇందులో వంద జిల్లాలలో పరిస్థితి తీవ్రంగా వుందని తేలింది. ఈ జిల్లాలలోనే ఎక్కువ ప్రమాదాలు, మరణాలు వుంటు న్నట్లు తేలింది. వీటిలో తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన మల్కాజిగిరితో పాటు సైబరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లలో ఎక్కువ ప్రమాదాలు జ రుగుతున్నట్లు వెల్లడయ్యింది. రాష్ట్రం వరకు వస్తే శివార్లలోని విజయవాడ జాతీయ రహదారిపై గల అబ్దులాపూర్‌మెట్ మార్గంలో అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది. మొదటగా ఉత్తరప్రదేశ్‌లోని 20 జిల్లాలలో ప్రమాదాల సంఖ్య తీవ్రంగా వున్నట్లు తేలింది. దీని తరువాత తమిళనా డులోని 19 జిల్లాలలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది. తెలంగాణ వరకు వస్తే మల్కాజిగిరితో పాటు సైబరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది. ఈ జిల్లాలలో జాతీయ రహదారులు, అవుటర్ రింగు రోడ్లు వుండడం, రాష్ట్ర స్థాయి రహదారులకు అనుసంధానంగా వుండే ప్రాంతాలు, కీలకమైన జంక్షన్లు వుండడం ప్రమాదాల సంఖ్య పెరగడానికి ఆస్కారం కలిగించింది. వి జయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండడం, అనేకచోట్ల రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు లేక పోవడం వల్ల ఈ ప్రాంతంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతంగా తేలింది. అబ్దుల్లాపూర్‌మెట్‌తో పాటు పరిసర ప్రాంతంలో ప్రమాదా లు ఎక్కువగా జరుగుతున్నాయని వెల్లడయ్యింది. నగర శివార్లలో ఏటా రోడ్డు ప్రమాదాలలో 1800 మంది వరకు మరణిస్తుండగా విజయవాడ జా తీయ రహదారిపై గల అబ్దుల్లా పూర్‌మెట్ ప్రాంతంలో గల మార్గంలో ఎక్కువగా 200 మంది వరకు చనిపోతుండడం విచారకరం. విజయవాడ జా తీయ రహ దారితో పాటు బెంగళూరు, ముంబాయి జాతీయ రహదారులున్న రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలోనూ ప్రమాదాల సంఖ్య ఎక్కువగా వు ంటోంది. ఇక రోడ్డు ప్రమాదాలు సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల మధ్యలోనే సంభవిస్తున్నట్లు తేలింది. వాహనాల అతివే గం, డ్రైవర్ల నిర్ల క్ష్యం, రోడ్ ఇంజనీరింగ్ లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది. శివార్లలోని రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమా దాలను పరిశీలిస్తే అబ్దుల్లాపూర్‌మెట్ మొదటి స్థానంలో వుండగా ఆదిభట్ల రెండవ స్థానంలో వుంది. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 68.05 ప్ర మాదాలు కేవలం 15 స్టేషన్ల పరిధిలోనే జరగడం గమనార్హం.

## జల్‌జీవన్ మిషన్ నిధులను అడ్డుకుంటున్న భగీరథ తప్పులు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రతి ఇంటిని కుళాయి నీటి సరఫరా పరిధిలోకి తీసుకొచ్చామని గత ప్రభుత్వ గొప్పలకు పోయి చెప్పుకోవడంతో జల్‌జీవన్ మిషన్ నిధులు సుమారు రూ.16,100 కోట్లు కేంద్రం ఇవ్వకుండా సాకులు చెప్తుతోందని ఆవేదన చెందారు. శనివారం అసెంబ్లీలో పంచాయతిరాజ్,గ్రామీణాభివృద్ది మహిళా,శిశుసంక్షేమం శాఖల గ్రాంట్లపై చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడులక్షల కుటుంబాలు నివాసం ఉండే ఇళ్లకు కుళాయి నీటితో అనుసంధానం చేయబడలేదని గతన పాలకులు తప్పుడు నివేదికలు ఇవ్వడంతో ఇప్పుడు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకుండా పోయాయని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 53.39కోట్లు పంపిణీచేశామనీ తెలిపారు. పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందనీ బిజెపి నేతలు అష్ట దిగ్బంధ పాలకులు అసెంబ్లీలో ఎనిమిది మంది అష్ట దిగ్బంధ పాలకులున్నారనీ, ఈఎనిమిది మంది కేంద్రంతో మాట్లాడి తెలంగాణకు నిధులు తేవాలనీ సూచించారు.సభ నుంచి బిఆర్ఎస్ వాకౌట్ చేయడంపై సీతక్క తప్పుపట్టారు.పదేళ్లపాటు గ్రామాల అభివృద్ధి చేయలేదనీగత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మేము ఎక్కడ ఆపలేదనీ అన్నారు.

## రాష్ట్రంలోని బిసి సొసైటీకి రూ.3 వేల కోట్లు

**గురుకుల సంస్థ కార్యదర్శి సైదులు**

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాలయాల సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది. వచ్చే 2026-27 ఆర్థిక సంవత్సరంలో బీసీ గురుకుల విద్యాలయాల సంస్థకు 3,010 కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆ సంస్థ కార్యదర్శి సైదులు తెలిపారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధుల కంటే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు ఎక్కువన్నారు. ఇందులో ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు, డైట్ ఛార్జీలకు 358 కోట్ల రూపాయలు, హాస్టళ్లు, భవనాల నిర్మాణం, మరమ్మతులకు 500 కోట్ల రూపాయలు, కిచెన్ల మరమ్మతులకు 25 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఈ మేరకు ఒక ప్రకటనలో బీసీ సొసైటీ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 300 పాఠశాలలు, కాలేజీలు ఉండగా, దాదాపు లక్షా 40 వేల మంది స్టూడెంట్స్ చదువుతున్నట్లు తెలియచేశారు.

## గిరిజన ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో కొత్తగా అంగన్వాడీలను ఏర్పాట్లు చేసేందుకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శాఖ ప్రతిపాదనలు చేసింది. రాష్ట్రంలో ఇప్పటి వరకూ అమలైన కేంద్రానికి చెందదిన పీఎం జనజాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్ పథకం కింద 81 గిరిజన ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి గాను ప్రతిపాదించింది. పాత నిబంధనల ప్రకారం కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించాల్సి ఉంటుంది. అయితే కేంద్రం ఈ పథకాన్ని ఉన్నతీకరించి ప్రధానమంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్‌గా మార్చింది. ఇదే సమయంలో నిబంధనల్లో కూడా మార్పు చేసింది. ఈ నేపథ్యంలో కొత్త నిబంధనల ప్రకారం మొత్తం నిధులను కేంద్రమే భరించనుంది. గిరిజన ప్రాంతలో కొత్త అంగన్వాడీ కేంద్రాలకు 12 లక్షల రూపాయల చొప్పున ఇవ్వనుంది.

